

నమ్మకాలు

శ్రీరమణ

'ఏం వ్రాశాడేమిటి వుత్తరంలో? దసరా సెలవలు గాబోలు వస్తున్నానని వ్రాశాడా?'

'అబ్బే లేదు. చదవాల్సినవి చాలా వున్నాయట. ఇక్కడకొస్తే చదువు సాగదు. అందుకని సెలవలకు రాదల్చుకోలేదని వ్రాశాడు. మా వాడికి చదువు మీద తగని శ్రద్ధ' అన్నాడు శ్రీపతి చదువుతున్న వుత్తరాన్ని పూర్తిచేసి.

'సెలవలకు రానని వ్రాశాడూ! అయితే కాస్త దారిలో పడుతున్నాడన్నమాటే!' అన్నాడు గోపాలం వ్యంగ్య ధోరణిలో.

'అంటే.'... అన్నాడు శ్రీపతి ముఖం చిట్లిస్తూ.

'అబ్బే యేంలేదు. మా వాడూ చదివే రోజుల్లో యిలాగే వ్రాసేవాడు. సరిగ్గా ఒకటి రెండు సార్లు నిజమే గాబోలునని సంతోషించాను. తీరా చూస్తే ఆడపిల్లల స్నేహాలు యెక్కువయాయని— సెలవులకు వచ్చే తీరుబాటు కూడా లేకుండా పోయిందనీ చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను. అప్పటికే వాడి వ్యవహారం నా చెయ్యి దాటి పోయిందనుకో.....'

'అంటే— మా వాడూ అంతేననా నీ వుద్దేశ్యం? ఇదుగో. గోపాలం— కిషోర్ నా కొడుకు. వాడు నిప్పు.'

'ఇదుగో యెన్నేనాచెప్పు. రోజులు యెట్లావున్నాయ్. ఈ మధ్య నాగరికత పట్టణాల్లో పట్టడం లేదేమో—పల్లెటూళ్ళ మీద కూడా పడ్తోందిగదా— వచ్చి. అటువంటిది వాడిదేమో కుర్రతనం. మంచి పట్టణంలో వుంటున్నాడు. ఈ మధ్య చెదలు కల్చర్ అనే తొడుగు వేసుకుని నిప్పుని కూడా నిర్భయంగా ఆవరిస్తున్నాయ్. యేమైనా పెద్దవాళ్లం మన జాగ్రత్త మనం తీసుకోవాలిగా. దెబ్బతిన్నవాడిని గనక చెబుతున్నాను. తర్వాత నీ ఇష్టం.'

అంటూ వెళ్లిపోయాడు గోపాలం.

శ్రీపతి— గోపాలం బాల్యస్నేహితులు. రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ శ్రీపతి కొన్ని నమ్మకాలు—నియమాలు గల మనిషి. దొంగని అనుమానించి అరికట్టడంకన్నా— దొంగకి తాళంచెవి యిస్తే తెలిస్తే, దొంగతనాన్ని అరికట్టగలం— అనుకుని— అలాగే చేసిన ఆఫీసర్ శ్రీపతి. 'మనిషిని మంచివాడిని చెయ్యాలన్నా— మోసం చెయ్యాలన్నా నమ్మకం అనేది ముఖ్యం' అంటాడు శ్రీపతి. శ్రీపతి ఒక్కగా నొక్క కొడుకు కిషోర్ సిటీలో చదువుతున్నాడు. అయితే వాడి చదువును గురించి చదవడిని గురించిగాని యెప్పుడూ వాడ్ని హెచ్చరించి గాని, మందలించిగాని యెరుగడు శ్రీపతి. వయసొచ్చిన వాళ్ళకు చెప్పక్కర్లేదనీ— చెప్పినా ప్రయోజనంలేదనీ ఆయన నమ్మకం. తాకుంటే

స్నేహితుడిలాగా సలహా యివ్వచ్చు. అదీ యిష్టమైతే పాటిస్తారు.' లేకపోతే చెడి పోయేది వాళ్ళే. మొక్కగా వున్నప్పుడు వాళ్ళను సరిగ్గా మళ్ళించాలి. మరి మాను అయ్యాక వంచడానికి ప్రయత్నిస్తే అది వంగక పోగా విరిగిపోయే ప్రమాదం వుంది.'

అనేది ఆయన స్వంత అభిప్రాయం. దాన్ని ఆయన అక్షరాలా పాటిస్తారు కూడా కూడా.

'బాగుపడ్డా—చెడిపోయినా అది కేవలం వాళ్ళ జీవితాలకు సంబంధించిన విషయం. తండ్రిగా తన బాధ్యతల్లా అవసరాలకు ఆర్థికంగా ఆదుకోవడం— స్నేహితుడిలా తోచిన సలహా యివ్వడం' అని అనుకునే శ్రీపతిని గోపాలం మాటలు కొంచెం కలవర పరచాయ్

'నాలుగు రోజులు సెలవలు వస్తేనే యింటికి దూరేవాడు— యీసారి సెలవలు నెలరోజులున్నా రానని వ్రాశాడు? యేదైనా తప్పుదారిన పడలేదుగదా! యేమో.... గోపాలం చెప్పినదాంట్లో నిజం లేకపోలేదు. అందులో వీడికి డబ్బుకేమీ లోటులేదు. పరిసరాలు— సావాసాలు మనిషిని తేలిగ్గా మార్చగలవ్. నా వెర్రి ఆలోచన గాని నా బాబు అలాంటివాడు కానేకాదు. నాకా నమ్మకం వుంది. వాడి మీద నేనుంచిన నమ్మకాన్ని వదులుకోను. వాడు అలాంటి వాడు కానేకాదు.' శ్రీపతిని ఆలోచనలూ—అనుమానాలు పీక్కు తింటున్నాయ్. కిషోర్‌మీద తనకున్న నమ్మకం మంచు కొండలా స్పష్టంగా మెరుస్తోంది మనస్సులో— కాని చుట్టూవున్న చెడుసావాసాలు కుంపట్లులాగా మండుతున్నాయ్. వాటిల్లో నాగరికత ఆజ్యంలా పడ్తోంది. ఆ సెగలకి మంచుకొండ కరిగి పోతుందేమోనని భయం వేసింది శ్రీపతికి.

తల్లిదండ్రులకు తమ పిల్లలు యెప్పుడూ పసివాళ్ళలాగే, మానులైనా మొక్కల్లాగే, పువ్వులైనా మొగ్గల్లాగే కన్పిస్తారు

'అయినా ఒకసారి వెళ్ళొస్తే అన్ని అనుమానాలు తీర్తాయ్ గదా!' అనుకుని సిటీకి బయలుదేరాడు శ్రీపతి.

* * *

'ఒరేయ్ పిచ్చితండ్రీ! గాంధీగారు ఒకసారి మాంసం తిన్నారు తెలిసో తెలియకో— అఫ్‌కోర్స్ ఆయన బాడీకి సరిపడలేదు. వదిలేశారు. తర్వాత జీవహింస కూడదు అన్నారు. మరిప్పుడు ప్రభుత్వ సహకారంతో మనం యిప్పుడెన్ని బేకన్ ఫ్యాక్టరీలు పెట్టుకున్నామో చూడు. ఆఖరికి ఆవుల్ని కూడా అందంగా డబ్బాల్లో పెడ్తున్నారోయ్ చంపేసి. కాలం మారింది. మనం మారాలి. మన అలవాట్లు మారాలి. దాన్ని 'ప్రగతి' అంటారు పెద్దలు. యేదో పెద్ద వాళ్ళు సిద్ధాంతాలు పెట్టారు. వాటినే పట్టుకుని అర్థం లేకుండా వూగకూడదు. వాటికి మన కనుగుణంగా భాష్యాలు చెప్పుకుని నడుచుకోవాలి. అసలు మహాకవి 'గురజాడ' యేమన్నాడు? 'ఊసురోమని మనుషులుంటే దేశమే గతి బాగుపడునోయ్?' అన్నాడు. అంటే అందరూ హుషార్‌గా వుండాలన్నమాట. అలా వుండాలంటే కొంచెం నిషా కావాలి. ఈ హుషార్‌ని కూడా అన్నిటిలాగా మనవాళ్ళు కృత్రిమంగా తయారు చేసి మార్కెట్‌లో పెట్టారు. ఆ టానిక్‌ను ప్రతివాడూ సేవించాలి. తాను తరించి దేశాన్ని తరింప చెయ్యాలి. ఒరేయ్! నీ శ్రేయోభిలాషిని. నన్ను బాగా అర్థం చేసుకో. అందగాడివి. తెలివైన వాడివి. డబ్బున్న వాడివి. మరినువ్వు కనీసం సిగరెట్టైనా కాల్చడం లేదంటే అమ్మాయిలు నీ గురించి యెంత అసహ్యంగా మాట్లాడుకుంటారో ఒక్కసారి ఆలోచించు. అసలిలా వుంటే అందరూ నిన్ను 'అండర్-ఎస్టిమేట్' చేస్తారోయ్. అయినా యెదుగూ బొదుగూ లేకుండా యెన్నాళ్ళని యిలా వుండిపోతావురా- వెధవలాగా?' రాజు వుపన్యాసం ముగించాడు.

'పోరా— వెధవ స్పీచీ—నువ్వూనూ—నే నిక్కడికి అమ్మాయిల అభిప్రాయాలు సేకరించు కోడానికి రాలేదు' అంటూ రగ్గు నిండా ముసుగు పెట్టుకున్నాడు కిషోర్.

ఓరి అమాయకుడా! రగ్గు కప్పుకుంటే పోతుందా చలి. ఒక్క పెగ్గు వేసుకుంటే పోతుంది మరి. ఒరేయ్ పెద్ద పెద్దవాళ్ళంతా యేం చేస్తారో తెలుసా? సీసాలు ఖాళీచేసి అందులో చలిని పెట్టేసి— గట్టిగా మూతపెట్టి హాయిగా వెచ్చగా పడుకుంటారు.'

రాజు మాటలకు 'నిజంగానా?' అన్నాడు కిషోర్ అమాయకంగా.

తర్వాత యేం మాట్లాడుకున్నారో కాని — యిద్దరూ బార్ వైపుకు నడిచారు.

'భారతదేశం పురోగమించింది' అనడానికి నిదర్శనం ఆరంతస్తుల భవనంలో బార్ వుండడమే. అందులోకి వెళ్ళేవాళ్ళను 'ప్రకృతి పురుషులు'— 'కళాపిపాసులు'— 'కల్చర్డ్ 'పీపుల్ అని పిలుస్తుంటారు.

నమ్మకాలు

సరిక్రొత్త అనుభవం కావడం వల్ల కిషోర్ తడబడుతూ లోపలకి అడుగు పెట్టాడు. వినిపిస్తున్న పాశ్చాత్య సంగీతాన్ని బెదురుగా వింటున్నాడు. కనిపిస్తున్న మనుషుల్ని బెదురుగా చూస్తున్నాడు.

'కిషోర్! కొంచెం ఫ్రీగా వుండవోయ్. యేమిటేదో యిబ్బందిగా వున్నట్లు నీ బిహేవియర్ అందరికీ అర్థమవుతుంది— మరి మొదట్లో యిట్లాగే వుంటుంది —తర్వాత నువ్వే యెడ్జెస్ట్ అయిపోతావ్' అంటూ సీసాలోది రెండు గ్లాసుల్లోకి వంచాడు రాజా.

'సిగరెట్ బిఫోర్ ఎ సిప్ అన్నారు అనుభవజ్ఞులు.' అంటూ కిషోర్ నోట్లో వుంచిన సిగరెట్‌కు ప్రాణంపోశాడు రాజా.

'అబ్బ! వెధవసిగరెట్ చేదుగా వుంది బ్రదర్' అన్నాడు కిశోర్ ముఖం చిట్లిస్తూ.

'టేకిట్ యీజీ! ఇదీ జీవితం లాగానే! అలవాటయేదాకా మరి చేదుగానే వుంటుంది. తర్వాత అదే స్వీట్‌గా థాట్స్ యిస్తుంది.' సమర్థించి నవ్వుచెప్పాడు రాజా.

'లాభం లేదురా! నేను తాగలేను' అంటూ సిగరెట్ పారేసి బాధగా గుండెల మీద చెయ్యిపెట్టుకున్నాడు కిషోర్. వస్తున్న దగ్గుని ఆపుకునే ప్రయత్నంలో వుక్కిరిబిక్కిరి అవుతున్నాడు.

* *

అర్థరాత్రి సిటీలో అడుగుపెట్టిన శ్రీపతిని యింకా ఆలోచనలు పీక్కుతింటూనే వున్నాయ్.

'అయినా యింత అర్థరాత్రి వెళ్తున్నాను వాడిరూమ్ మీద దాడి జరిపినట్లు— వాడేమనుకుంటాడో? బాధ పడ్తాడేమో? నన్ను అనుమానిస్తాడేమో? నన్ను తక్కువగా అంచనా వేస్తాడేమో? సంకుచిత మనస్తత్వం— ఒట్టి అనుమానం మనిషి నాన్న— అని అనుకోడు గదా!'

'నాన్నా! మీరు నా సంగతులసలేవీ పట్టించుకోరెందుకని?' వాడు ఒకసారి అడిగితే

'నీ చదువు— నీ నడవడి నీ జీవితానికి సంబంధించినవి. కొంత వయస్సొచ్చాక వారి బాధ్యతలు వారికే వదలెయ్యడం మంచిది. అయినా నీ మీద నాకా మాత్రం నమ్మకం వుంది బాబూ' అని చెప్పాడు.

'ఇన్నాళ్ళ నా మీదున్న నమ్మకం యిప్పుడెందుకు పోయింది? యెక్కడికి పోయింది నాన్నా?'

అని వాడు సూటిగా అడిగితే తనేం చెప్పాలి.

'విరిగిన మనసులు అతకని వయస్సు వాడిది. అయినా వాడి మీది సదభిప్రాయం నాలో జారి పోయినప్పుడు— నా మీద వాడికున్న గౌరవం మాత్రం పోక వుంటుందా?' అయినా అసలు కిషోర్ నా బిడ్డ. వాడు అలా దారి తప్పి యెన్నటికీ నడవడు. ఇన్నేళ్ళ నుంచీ లేనిది— ఆ గోపాలం గాడి చెప్పుడు మాటలు విని నా బాబుని అనుమానించాను. ఇంకా నయం......'

అనుకుంటూ శ్రీపతి గిరుక్కున వెనక్కు తిరిగి కిషోర్ రూమ్ మీద దాడి జరపకుండానే, వాడిమీది నమ్మకాన్ని పదిలంగా దాచుకుని తృప్తిగా స్వప్నలానికి చేరుకున్నారు.

*

కిషోర్ గుండె తడబిడబడుతూ కొట్టుకుంటోంది. ఒక్కసారి తలయెత్తి చూచాడు. అంతా కృత్రిమంగా—భయంగా గోచరించింది కిషోర్‌కి. తనేదో ఒక రంగుల వలలో అందంగా బంధింప బడ్డట్టు అర్థమయింది. గుండె యేదో గుసగుసా హిత బోధ చేసింది. తన బంగారు జీవితమూ— తన మీదుంచిన నాన్నగారి నమ్మకమూ— రెండూ పాతాళానికి వెళ్తున్నట్టు స్ఫురించింది కిషోర్‌కి. 'ఛీ! ఛీ' యిన్నేళ్ళనుంచీ లేనిది యీరోజు ఆ రాజుగాడి మాటలు విని యిందాకా వచ్చాను. ఇంకా నయం... కాస్తుంటే కాలు జారేవాడినే.'

అనుకుంటూ రెండడుగుల్లో బయటపడి తండ్రి తన మీదుంచిన నమ్మకాన్ని జారి పోకుండా పట్టుకుని రూమ్‌వైపుకు తృప్తిగా నడిచాడు కిషోర్.

కాయధాన్యములు - గుణాలూ:

పరి అన్నము

మా దేశంలో ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో వరి అన్నం ప్రధానమైన ఆహార పదార్థం.

బియ్యం బాగా కడిగి— బాగా మెత్తగా వండిన అన్నం మన శరీరంలోని సమస్తేంద్రియాలకు మంచి శక్తిని, పుష్టిని కాంతిని యిస్తుంది. శరీరంలోని వేడిని నిలబెడుతుంది. అన్నంలో ఏఏ ఆధరవులను కలిపి తింటూ ఉంటామో ఆయా ఆధరవుల యొక్క గుణాలు కూడా కలుస్తాయి.

నేతిలో నూకలుతో వండిన అన్నం సులభంగా జీర్ణమవుతుంది. జ్వరం పడి లేచిన వారికి, అజీర్ణరోగులకు యిది మిక్కిలి పథ్యమయినది.

చిత్రమూలం, శొంఠి వీని తేలిక కషాయంతో వండిన అన్నం వేడి చేస్తుంది. తేలికగా జీర్ణమవుతుంది. వాతరోగం, వాత జ్వరం గలవారికి మిక్కిలి అనుకూలంగా ఉంటుంది.

క్షయరోగులకు గాడిదపాలతో వండిన బియ్యపు అన్నం, ఎంతో మేలు చేస్తుంది. క్షయరోగాన్ని తగ్గిస్తుంది.

మజ్జిగతో కుండలో వండిన వేపుడు బియ్యపు అన్నం, కాక విరేచనాలు అవుతున్న వారికి, క్షయ రోగులకు పథ్యమయినది.

సన్నబియ్యపు అన్నం వండి— బాగా గంజి వార్చివేసి— ఆ అన్నంలో ఆవుపాలు కలిపి రోజూ తింటూంటే మంచి బలం, యింద్రియ వృద్ధి చేకూరుతుంది.

గ్రహణి లేదా రక్తగ్రహణిగల రోగులు— వేడి అన్నంలో గేదె పెరుగు కలిపి భుజించడం మంచిది.

అన్నమువల్ల కలిగే అజీర్ణానికి విరుగుళ్ళు: 1. ఆవు మజ్జిగ, 2. ఆవాలపిండి, 3. సోమము, 4. శొంఠి మిరియాల కషాయం.

వార్చినగంజి గురుత్వంగా ఉంటుంది. దేహపుష్టి నిస్తుంది. ఆకలిదప్పికలను అణచివేస్తుంది. పైత్యాన్ని అణుస్తుంది. శ్రమ వల్ల కలిగిన ఆర్తిని పోగొడుతుంది.

రాత్రి ఉడుకుగంజిలో వేసిన అన్నం, ఉదయాన్నే రోజూ భుజిస్తున్నట్లయితే శరీరానికి ఎంతో మేలు చేకూరుతుంది. చలవ చేస్తుంది. పైత్యం, దాహం తగ్గుతాయి. మూలవ్యాధి, మూత్రకృచ్ఛ్రంగలవారికిది పథ్యమయినది.

కడుపులో క్రిముల్ని పెంపొందిస్తుంది. కఫం చేస్తుంది. జ్వరం గలవారికిది అపథ్యమయినది. వాతం చేస్తుంది. దీనియొక్క దురు ణాలకు విరుగుళ్ళు:— 1. గులకందు, 2. పుదీనా.

సేకరణ ఆకుండి నారాయణమూర్తి